



లంచం కోసం వేధిస్తే ఫిర్యాదు చేయండి

- సాంబయ్య, ఏసీబీ డీఎస్పీ, వరంగల్,



ఏ ప్రభుత్వ శాఖలోనైనా పని చేసే అధికారులు, ఉద్యోగులు లంచం కోసం వేధిస్తే ఏసీబీ అధికారులను ధైర్యంగా సంప్రదించండి. చట్టప్రకారం చేయాల్సిన పనులు చేయకుండా డబ్బులు డిమాండ్ ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064, వరంగల్ రేంజ్ డీఎస్పీ 91543-88913 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వండి. లేదంటే నేరుగా ఏసీబీ కార్యాలయంకు వచ్చి పిర్యాదు చేయవచ్చు. సమాచారం ఇచ్చే వారిపేర్లు, వివరాలు గోప్యంగా ఉంచుతాం.

ఏసీబీ దూకుడు

అక్రమార్కులకు అవినీతి నిరోధక శాఖ ఝలక్!

మహబూబాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : సర్కారీ అధికారులు, ఉద్యోగుల్లో అవినీతి జాడ్యం వదలడం లేదు. నెలనెలా అందుతున్న వేతనాలకు తోడు అక్రమార్జనను జత చేసుకుని భారీగా సంపాదిస్తూ, అమాయక ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. వీరి భరతం పట్టడానికి ఏసీబీ అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు చేదోడు.. వాదోడుగా ఉంటూ ఫిర్యాదు అందితే పకడ్బందీ వ్యూహంతో అవినీతి అధికారులకు ఎరలు వేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు సత్ఫలితాలు ఇస్తున్నప్పటికి మరోవైపు అక్రమార్కులైన అధికారులు లంచాల కూపీ నుంచి బయటకు రావడం లేదు. తాజాగా మహబూబాబాద్ జిల్లాలో అనూహ్యంగా ఒక బెల్లం వ్యాపారి నుంచి లంచం తీసుకుంటూ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి చిక్కడం సదరు శాఖలో కలకలంరేపింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎనిమిది నెలల వ్యవధిలో ముగ్గురు అధికారుల లంచాల స్వీకరణకు ఆట కట్టించిన అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులు అన్ని శాఖలపైన నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ఏసీబీకి పట్టుబడిన వారిలో పోలీస్, విద్యుత్, సబ్ రిజిస్ట్రార్, లేబర్ ఆఫీస్, రెవెన్యూ,పంచాయతీ శాఖల అధికారులు ఉన్నారు.



డోర్నకల్‌లో ఏసీబీకి దొరికిన సీఐ రాజేష్‌నాయక్ (ఫైల్)

సంవత్సరం	కేసుల సంఖ్య
2020	07
2021	07
2022	09
2023	11
2024	18
2025	09
మొత్తం	61

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఐదేళ్లలో 61 మంది అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి ఆట కట్టించారు. ఇందులో భాగంగానే ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో ఏసీబీ దాడుల్లో పట్టుబడిన వారిలో ఒక పోలీస్ అధికారి, గన్‌మెన్ ఉండడం గమనార్హం. ఇక జిల్లాలోని నర్సింహులపేట మండలంలో తొలి పోస్టింగ్‌గా డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేసి ప్రస్తుతం ఖిలావరంగల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఖమ్మం జిల్లా వాస్తవ్యుడైన అధికారిపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణలపై తాజాగా ఈ నెల 29న అటు హన్మకొండ, ఇటు ఖమ్మంలోని ఆయన గృహాలపై ఏసీబీ సోదాలు నిర్వహించడం రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపుతోంది.

ఏసీబీ అధికారులు పకడ్బందీ వ్యూహం

ఏసీబీ అధికారుల పకడ్బందీ వ్యూహంతో దాడులు చేస్తూ అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ ఏడాది జనవరి 6న తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఫిబ్రవరి 6న హన్మకొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ అధికారి ఉప్పల శ్రీనివాస్‌కు పట్టుకున్నారు. అదేనెల 10న సంగెం మండలం పంచాయతీ రాజ్ ఏఈ కె.రమేష్ రూ.10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మార్చి 20న స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో అసిస్టెంట్ ఎస్‌ఆర్‌వో రామకృష్ణ రూ.20 వేలుతో పట్టుబడ్డారు. ఏప్రిల్ 21న చిలుకూరు మండలంలో ఆర్‌ఐ వినిత్‌కుమార్ 26 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. మే 6న ములుగులో జడ్పీ సూపరిండెంటెంట్ సుధాకర్ రూ.20 వేలు, జూనియర్ అసిస్టెంట్ స్వామి రూ. 25 వేలు లంచం తీసుకుంటూ దొరికారు.

జూన్ 16న ములుగులో డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ పానిని, దిలీప్‌కుమార్ రూ.20 వేలు లంచం తీసుకుంటూ దొరికారు. జూన్ 18న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విద్యుత్ ఎస్‌ఈ నరేష్ రూ.80 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆగస్టు 23న డోర్నకల్ సీఐ బి.రాజేష్ ఓ బెల్లం వ్యాపారి నుంచి రూ. 30 వేలు (మిగతా 8వ పేజీలో)

అవినీతి అధికారులు ఉక్కిరి బిక్కిరి..

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఏసీబీ అధికారులు పకడ్బందీ వ్యూహాలతో దూకుడు పెంచడంతో అవినీతికి పాల్పడుతున్న అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అయినా బెంచీకింద చేయి పెట్టడం మాత్రం మారడం లేదు. ఏదేమైనా ఏ క్షణంలో ఏ శాఖ అధికారులపై ఏసీబీ దాడులు జరుగుతాయోనని భయంతో వణికిపోతూనే మరోపక్క అక్రమార్జన మానకుండా వసూళ్లకు కొత్తదారులు వెతుక్కుంటూ మధ్య దళారులను రంగంలో దింపుతూ.. విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఎక్సైజ్, రవాణా శాఖల అధికారులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తదుపరి ఏసీబీ దాడి ఏ శాఖపై జరుగుతుందో వేచిచూడాల్సిందే!



‘మెట్రో రైలు’ పట్టాలెక్కేనా..?!

వరంగల్ మహానగరంలో భారీగా పెరుగుతున్న ట్రాఫిక్

- 2019లో మెట్రో రైలుకు రూ.1,341కోట్ల అంచనాలతో డీపీఆర్
- కాజీపేట నుంచి వరంగల్ రైల్వేస్టేషన్ వరకు 21స్టేషన్లు, 15.5 కి.మీ. మేర లైన్
- 2021 మార్చిలో నియో మెట్రోలో భాగస్వామ్యం కోసం కేంద్రానికి ప్రభుత్వం లేఖ
- నగర విస్తరణ, శీఘ్ర అభివృద్ధి పనులతో తెరపైకి మెట్రోరైల్ డిమాండ్
- కొత్త రూట్లతో మెట్రో రైల్ ఏర్పాటుకు చొరవ చూపాలంటున్న నగరవాసులు

7

మెట్రో రైల్... వరంగల్ మహా నగరవాసులను ఎన్నాళ్లుగానో ఊరిస్తున్న స్వప్నం. అటు జనాభాలో, ఇటు అభివృద్ధిలో వేగంగా విస్తరిస్తూ, రాష్ట్రానికి రెండో రాజధానిగా ఖ్యాతి పొందుతున్న వరంగల్‌కు మెట్రోరైల్ ఎంతో అనువైన రవాణా రంగం. అయితే పాలకుల అలక్ష్యం మూలంగా ఈ ఆధునిక రవాణా వ్యవస్థ పట్టాలు ఎక్కడం లేదు. హైదరాబాద్‌కు దీటుగా వరంగల్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఒకవైపు ఎయిర్‌పోర్టు, మల్టిపుల్ కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్‌టైల్ పార్కు లాంటి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తోంది. మరోవైపు ఇరుకైన నగర రహదారుల్లో ఐదారు కిలోమీటర్లు ప్రయాణించాలన్నా.. గంటలకొద్దీ సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో మెట్రోరైల్‌ను పట్టాలెక్కించాలని నగరవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 2019లో హైదరాబాద్ తరహాలో చారిత్రక నగరంలో మెట్రో రైలు కోసం ప్రతిపాదనలు సిద్దమయ్యాయి. ట్రైసిటీని అనుసంధానిస్తూ 15.5కిలోమీటర్ల రైల్వేలైన్ నిర్మాణంతోపాటు ఇతర వాటికి కోసం రూ.1,341 కోట్లతో అధికారులు డీపీఆర్‌ను ప్రభుత్వానికి నివేదించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మెట్రో రైలు కలగానే మిగిలిందనే ఆవేదన నగరవాసుల్లో ఉంది. రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తున్న వరంగల్‌కు పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా మెట్రో రైల్ పట్టాలెక్కాల్సిందేననే డిమాండ్ తెరపైకి వస్తోంది.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్



సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

పోలింగ్ కేంద్రాల రూపకల్పనకు సహకరించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : ఓటరు తుది జాబితా, పోలింగ్ కేంద్రాల రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలను ఈనెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. 31న డీపీవో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 2న అన్ని జీపీల్లో ఫొటోతో కూడిన ఓటరు జాబితాను వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలుపవచ్చన్నారు.

వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పో, కె.అనిల్ కుమార్, అధికారులు హరిప్రసాద్, గంగా భవాణి, పుల్లారావు, పవన్‌కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు మార్నేని వెంకన్న, బి.విజయసారథి, నీరుటి సురేష్‌నాయుడు, వినోద్, సాగర్, కె.రాంచందర్‌రావు, శివరాజ్, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

‘రైతులందరికీ యూరియా అందించాలి’

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : రైతులందరికీ సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి రైతులు యత్నించారు. యూరియా కోసం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) వద్దకు రైతులు పెద్దఎత్తున తరలి వచ్చారు. గతంలో టోకెన్ తీసుకున్న రైతులు యూరియా పంపిణీ చేస్తారేమోనని పీఏసీఎస్ వద్దకు రాగా, గత మూడు రోజుల నుంచి యూరియా లేక పంపిణీ చేయడం లేదు. దీంతో రైతులంతా పీఏసీఎస్ కార్యాలయం నుంచి మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ క్యాంపు ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఆఫీస్ లోనికి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి, రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సైలు శివ, దీపికారెడ్డి, పోలీస్ సిబ్బంది రైతులను అడ్డుకోవడంతో మానుకోట- తొర్రూరు ప్రధాన రహదారిపై బైఠాయించి, ఆందోళన చేపట్టారు. యూరియా కొరతపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పది రోజులుగా తాము వ్యవసాయ పనులు వదిలేసి, యూరియా కోసం క్యూలైన్‌లో నిల్చోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూరియాను తెప్పించి రైతులందరికి పంపిణీ చేసి ఆదుకోవాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న మానుకోట మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి అక్కడకు చేరుకుని ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడారు. రైతులంతా ఆధార్‌కార్డు జిరాక్స్ ఇవ్వాలని యూరియా రాగానే అందరికి సమాచారమిచ్చి యూరియాను పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.



మానుకోట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న రైతులు

‘బండి’ జోరుకు బ్రేకులు

- అక్రమాస్తుల కేసులో ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వరరావు అరెస్టు
- ఏకకాలంలో మూడు చోట్ల ఏసీబీ అధికారుల సోదాలు
- చైతన్యపురిలోని నివాసంలో బంగారం, డాక్యుమెంట్ల స్వాధీనం
- గుర్తించిన ఆస్తులు విలువ రూ.5 కోట్లపైనే...
- వీటి మార్కెట్ విలువ అనేక రెట్లు అధికం
- నాగేశ్వరరావుపై కొన్నాళ్లుగా అవినీతి ఆరోపణలు

8



సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు



ఓటరు జాబితాలను కార్యకర్తలు సరి చూసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్



కేసముద్రంలో విలేఖరులతో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

కేసముద్రం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీల్లో ఓటరు జాబితాలను పెట్టారని బీఆర్‌ఎస్ కార్యకర్తలు తమ ఓటుతో పాటు సంబంధీకుల ఓట్లు ఉన్నాయో లేవో సరిచూసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సూచించారు. కేసముద్రం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు లేకపోతే ఈనెల 30 వరకు పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, డీపీవోలకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ మాట మార్చిందని, అలాగే యూరియా అందివ్వలేక రాష్ట్ర ప్రభు త్వం విఫలమైందని ఆరోపించారు. పార్టీ జిల్లా నాయకుడు నీలం దుర్గేష్, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, గుగులోత్ వీరునాయక్, మోడెం రవీందర్‌గౌడ్, సట్ల వెంకన్న, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, గణపారపు రమేష్, ఎనమాల ప్రభాకర్ పాల్గొన్నారు.

● నెల్లికుదురు : స్థానిక ఎన్నికలకు అధికారులు తయారు చేసిన ఓటరు జాబితాలలో తప్పులను సరి చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తెలిపారు. స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో నిలబడే బీఆర్‌ఎస్ అభ్యర్థుల పేర్లు తొలగించడానికి కుట్రలు చేస్తుందని, గ్రామాలలో బీఆర్‌ఎస్ అభిమానుల ఓట్లను సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరిపాటి వెంకట్‌రెడ్డి, వెన్నాకుల శ్రీనివాస్, భూక్య బాలాజీనాయక్, పులి రామచంద్రు, బత్తిని అనిల్, నల్లాని నవీన్‌రావు, ప్రవీణ్‌రావు, బానోత్ భీముడు, హెచ్.ఆశ్విన్, ఎడ్ల మహేష్, రహిమాన్, వరిపెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

నకిలీ పాస్‌పుస్తకాల ముఠా గుట్టురట్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ పాస్‌పుస్తకాలు

- ముగ్గురు నిందితుల అరెస్టు
- 23 నకిలీ పాస్‌పుస్తకాలు.. ల్యాప్‌టాప్, కంప్యూటర్ స్వాధీనం

7



అత్తింటి ఎదుట ఆమరణ నిరాహార దీక్ష

● వెంటనే విరమింపజేసిన పోలీసులు



అత్తింటి ఎదుట దీక్షకు కూర్చున్న వసంత

కేసముద్రం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఇంట్లోంచి వెళ్లిపోవాలని అత్తగారు ఆదేశించడంతో, నిరసనగా అత్తింటి ఎదుటే ఓ మహిళ, తన ఇద్దరు కూతుళ్లతో కలిసి శుక్రవారం ఆమరణ నిరాహారదీక్షకు దిగింది. బాధితురాలు, పోలీసులు తెలిపిన ప్రకారం.. కేసముద్రం విలేజి చైతన్యనగర్ కాలనీకి చెందిన చెడుపాక వసంతకు ఇదే కాలనీకి చెందిన వ్యక్తితో వివాహం జరగగా వీరికి నలుగురుకూతుళ్ల సంతానం. వసంత భర్త కుటుంబాన్ని పట్టించుకోకుండా రెండు వారాలుగా ఇంటికి రాకుండా ఉండడంతో అత్తింటివారు ఆమెను కూడా వెళ్లిపోవాలని ఆదేశించారు. దీంతో వసంత తన ఇద్దరు కూతుళ్లు ఇనుగుర్తి హాస్టల్‌లో చదువుతుండగా మిగిలిన ఇద్దరితో కలిసి అత్తింటి ఎదుటే ఆమరణ నిరాహారదీక్షకు దిగింది. కొద్దిని మిషాల్లోనే విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఆమెను సముదాయించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం అత్తామామలను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వసంతను ఇంటింటికి పంపినట్లు ఎస్‌ఐ మురళీధర్‌రాజ్ తెలిపారు.

పోలీసుల అదుపులో గంజాయి నిందితులు?

బయ్యారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : గంజాయి అక్రమ రవాణా చేస్తూ, సేవిస్తున్న పలువురు నిందితులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం. కొంత కాలంగా సూర్యాపేట తదితర గ్రామాల నుంచి గంజాయి తీసుకొచ్చి బయ్యారం మండలంలో విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీంతో మండలానికి చెందిన పలువురు గంజాయి సేవిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు ఆ దిశగా నిఘా పెట్టినట్లు సమాచారం. అందులో భాగంగా ప్రత్యేక బృందాలుగా ఏర్పాటైన పోలీసులు గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది..? ఎవరు తీసుకొస్తున్నారు..? ఎవరికి విక్రయిస్తున్నారు..? ఎవరెవరు సేవిస్తున్నారనే కోణంలో కొద్ది రోజులుగా దర్యాప్తు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే పలువురు గంజాయి నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు మరింత లోతుగా విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా.. పోలీసుల అదుపులో గంజాయి నిందితులు ఎవరు లేరన్నారు. కాగా, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలను సారం గంజాయి ఆనవాళ్లను నియంత్రించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిసింది.

పనుల జాతరతో పల్లెల అభివృద్ధి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



జగ్గన్నపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సీతక్క

ములుగు రూరల్, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనుల జాతరలో భాగంగా శుక్రవారం పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. ములుగు మండలం జగ్గన్నపేటలో 35 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నూతనంగా 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం భూమి పూజ చేశారు. అనంతరం ఇంచర్లలో 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బానోత్ రవి చందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నూనేటి శ్యామ్ యాదవ్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న మంత్రి

వెంకటాపూర్: అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో శ్రీరాముల యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమ వద్ద మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మకంటి రమేష్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఆమె హాజరై భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, మండల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోవిందరావుపేట: మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని చల్వాయిలో రూ.45లక్షలతో అంతర్గత సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా దుంపెల్లిగూడెంలో రూ.10లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పస్రాలో రూ.55లక్షల నిధులతో నిర్మించిన అంతర్గత సీసీరోడ్లు, డ్రెయినేజీ, పాత బొడ్రాయి నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు రూ.20లక్షలతో నిర్మించిన సీసీరోడ్ల పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ టీఎస్.దివాకర, అదనపు కలెక్టర్ సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బానోత్ రవిచందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

● స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
● మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ ఎస్ పాలనను గుర్తు చేస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దవంగరలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి అన్ని స్థానాలల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి రాజకీయాలు తప్ప రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిలేదని విమర్శించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతీ రైతను ఆదుకున్నామని, సబ్బండ వర్గాలకు అండగా నిలి చామని తెలిపారు. కాంగ్రెస్ రాగానే కరువు, యూరియా కష్టాలు మళ్లీ మొదలైనట్లు వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అట్టర్ ప్లాప్ అయిందని, ఏడాదిన్నర పాలనలో ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదని ధ్వజ మెత్తారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన గుణంపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. లోకల్ ఎన్నికల్లో సత్తాచాటాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ ఛైర్మన్ వి.రామచం ద్రయ్య, పాకనాటి సునీల్‌రెడ్డి, శ్రీరాం సుధీర్, శ్రీరాం సంజయ్, సోమ నర్సింహారెడ్డి, వెంకన్న, భాస్కర్, కుమారస్వామి, దుంపల సమ్మయ్య, వెంకట్రామయ్య, శ్రీనివాస్, ముజీవుద్దీన్, షర్ఫొద్దీన్, రఘు, రాము, భీమా, భిక్షపతి, అనిల్, ప్రదీప్, అనుదీప్ పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

కాటారం, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి):మండలంలోని దేవరాంపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ శుక్రవారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును, పారిశుధ్య నిర్వహణను పరిశీలిం చారు. నాణ్యమైన భోజనం, విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఏఐ టెక్నాలజీతో నడుస్తున్న కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో చెత్త, చెదారం లేకుండా చేయాలని, మురికినీరు నిల్వ ఉండకుండా చర్య తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మణ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఏడబ్ల్యూటీ కమలాదేవి, ప్రజలు తదితరులు ఉన్నారు.

కేజీబీవీ విద్యార్థినికి తీవ్ర అస్వస్థత



విద్యార్థినికి చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): కేజీబీవీ విద్యార్థిని తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కేజీబీవీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న జీరి రమ్యారెడ్డి అనే విద్యార్థిని కేజీబీవీ పాఠశాలలో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురై కిందపడిపోవడంతో సిబ్బంది హుటాహుటిన అందుబాటులో ఉన్న ద్విచక్ర వాహనంపై వాజేడు వైద్యశాలకు తరలించారు. విద్యార్థిని పరీక్షించిన మాతాశిశు సంరక్షణ వైద్యాధికారి డాక్టరు యోషిత ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం ఏటూరునాగారం వైద్యశాలకు రిఫర్ చేయగా అక్కడ చికిత్సను నిర్వహిస్తున్నారు.

మాదకద్రవ్యాల వినియోగం నేరం

యాంటీ నార్కోటిక్ డీఎస్పీ రమేష్ కుమార్

ఏటూరునాగారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మత్తు ఏ రూపంలో ఉన్నా నేరమేనని, మాదకద్రవ్యాలు వాడటం నేరమని యాంటీ నార్కోటిక్ డీఎస్పీ రమేష్‌కుమార్ అన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల యాంటీ డ్రగ్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి యాంటీ నార్కోటిక్ డీఎస్పీ రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రేణుక, యాంటీ డ్రగ్ సెల్ బాధ్యులు సిహెచ్. వెంకటయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. నవీన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జ్యోతి, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, జీవవేణి, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మరో యాదాద్రిలా కోటంచ ఆలయం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



కొటంచలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

రేగొండ, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): కోటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మరో యాదాద్రిలా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కోటంచ, రంగయ్యపల్లి గ్రామాలలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ కోటంచ గ్రామంలో రూ 20లక్షల నిధులతో గ్రామ పంచాయితీ భవనం, రంగయ్యపల్లి గ్రామంలో మడేలయ్య గుడికి రూ 5లక్షల నిధులు, రేణుక ఎల్లమ్మ గుడి ప్రహరీని రూ 15లక్షల నిధులతో నిర్మిస్తున్నామన్నారు.

ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కిష్టన్న, పీఏసీఎస్ ఛైర్మన్ విజ్ఞన్‌రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎన్‌ఎస్‌ఆర్ సంపత్‌రావు, కోటంచ ఆలయ ఈవో మహేష్, ఛైర్మన్ భిక్షపతి, తహసీల్దార్ శ్వేత, నాయకులు నర్సన్న, ఉమేష్‌గౌడ్, పుల్లూరి బాబూరావు, ఏనుగు రవీందర్‌రెడ్డి, పున్నం రవి, రవిందర్‌రావు, మైస భిక్షపతి, పట్టెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం

సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి

కృష్ణకాలనీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని భూపా లపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణకాలనీలోని అంబేద్కర్ స్టేడియంలో మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, సీఎంఓఏ అధ్యక్షుడు నజీర్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణను స్పెషల్ డ్రైవ్‌గా తీసుకోవాలి

● పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
● మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను స్పెషల్‌డ్రైవ్‌గా తీసుకుని, ప్రతీ వార్డులో క్రమం తప్పకుండా పనులు నిర్వహించాలని స్థానిక శాసనసభ్యుడు భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ 24వ వార్డు పరిధిలో శ్రీరాంభద్రన్న కాలనీ, లెనిన్‌నగర్, ఇందిరానగర్‌లో రూ.14.96 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణాలకు శుక్రవారం ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ రవీందర్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాభివృద్దే లక్ష్యంగా పని చేస్తూ మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. వర్షాకాలంలో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించకుంటే ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదముందని అందుకోసం సైడ్ కాల్వలను శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చూడాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతాం

మానుకోట పట్టణాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుకుందామని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మునిసిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారాయని వాటికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. పారిశుధ్య విషయంలో ప్రధాన రహదారులపైనే దృష్టి పెడుతున్నారని, కాలనీలు, వీధుల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధి కోసం అంతా కలిసికట్టుగా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, మాజీ ఛైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ మార్నేని వెంక న్న, చిట్యాల జనార్దన్, మార్నేని రఘు, జేరిపోతుల వెంకన్న, షేక్. మహబూబ్‌పాష, మంగలంపల్లి కన్న, పోతురాజు రాజు, పద్మం ప్రవీణ్, రవి నాయక్, సల్వాది దిలీప్, కొత్త ఇంద్రారెడ్డి, మాదరబోయిన యాకయ్య, మార్నేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష

గోవిందరావుపేట, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలుశిక్ష పడినట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. వివరాల్లోకి వెళితే...మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన గోదా తిరుపతి 2022లో మైనర్ బాలికను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో సదరు బాలిక స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కరుణాకర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

దీంతో జిల్లా జడ్జి ఎస్వీపీ.సూర్యచంద్రకళ శుక్ర వారం కేసు విచారణ చేపట్టగా పీపీ సీహెచ్. సత్యనారాయణ సాక్షులను హాజరుపరచగా నిజం నిర్ధారణ కావడంతో జడ్జి నిందితుడికి పదేళ్ల జైలుశిక్షతోపాటు రూ.14వేల జరిమానా విధిస్తూ బాధితురాలికి రూ.5లక్షల పరిహారం చెల్లించాలని తుదితీర్పు వెల్లడించారు. సాక్షులను సరైన సమయంలో కోర్టులో ప్రవేశ పెట్టిన ఎస్సై కమలాకర్, కోర్టు కానిస్టేబుళ్లు గిరివాసు, మౌనికలను జిల్లా ఎస్పీ శబరీష్ అభినందించారు.

యువతి మృతదేహానికి పోస్టుమార్టం

● ఆధారాలు సేకరించిన క్లూస్ టీం ● వివిధ కోణాల్లో పోలీసుల విచారణ



మృతదేహానికి పోస్ట్‌మార్టం చేయిస్తున్న పోలీసులు

కాటారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): 353(సీ)జాతీయ రహదారి పక్కన కమలాపూర్ క్రాస్ సమీపంలోని మేడిపల్లి అడవిలో అనుమానస్పద స్థితిలో లభ్యమైన మృతదేహం చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిణి(22)అనే యువతిదిగా గుర్తించిన పోలీసులు మృత దేహానికి శుక్రవారం సంఘటనా స్థలంలోనే పోస్ట్‌మార్టం నిర్వహించారు. కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సై శ్రీనివాస్ భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రి ఫోరెన్సిక్ ప్రొఫెసర్, వైద్యసిబ్బంది ద్వారా పోస్ట్‌మార్టం చేయించారు. కాగా వర్షిణిది హత్యగానే తేల్చిన పోలీసులు ఆధారాల సేకరణలో నిమగ్నమయ్యారు. క్లూస్ టీం ఇంచార్జి, సీఐ ఉపేందర్ నేతృత్వంలో టీం క్లూస్ సేకరించింది. భూపాలపల్లి జిల్లా కేంద్రానికి 5కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి పక్కన 50మీటర్ల దూరంలో కుళ్లిన స్థితిలో మృతదేహం ఉండటంతో పోలీసులు అక్కడే పోస్ట్‌మార్టం నిర్వహింపజేసి ఒడితలకు తరలించగా అక్కడ మృతురాలి తల్లి కవిత, బంధువులు ఖననం చేశారు. వర్షిణి హత్యపై కుటుంబసభ్యులతో పాటు గ్రామంలోని కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేయడానికి పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఏదైనా ప్రేమ వ్యవహారమా.. కుటుంబసభ్యులతో గొడవనా.. అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	7650	5300
మక్కలు	2216	1521
కందులు	5622	3022
పెసళ్లు	5550	3022
పల్లికాయ (సూక)	6300	3500
పల్లికాయ (పచ్చిది)	4760	2400
పసుపు (కాడి)	11555	7889
పసుపు (గోల)	10609	8996
తేజ మిర్చి	12000	9500
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	15000	12000
వండర్‌హాట్ ఏసీ	-	-
యూఎస్341ఏసీ	15000	9000
దీపిక	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	4000

\- వరంగల్ వ్యవసాయం

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్ మరియు సిస్టమ్ ఆపరేటింగ్, రిసెప్షనిస్ట్ కావలెను. జీతం: 8,000/-, 10,000/-. సంప్ర: 9000463426
AJW-243410

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000/, 14,000. సంప్ర: 8309693457
AJW-243410

WANTED
★ ప్రముఖ కంపెనీలో వరంగల్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సాలరి 15,000/- డెలవరి బాయ్స్ 10,000/- T.A.D.A సౌకర్యం కలదు. ఆసక్తికలవారు. సంప్ర: 9390091439
AJW-6647

WANTED
★ హన్మకొండలోని ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ (పార్ట్/ఫుల్‌టైమ్) కావలెను. జీతం : 10000 నుండి 15,00/- సంప్ర: 8341708620
AJW-243144

WANTED
★ బేబీస్ లైఫ్ హాస్పిటల్‌లో పని చేయుటకు PRO's ఫార్మసిస్ట్ మరియు (రిసెప్షనిస్ట్, కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్నవారు 9am to 9 pm.Only లేడీస్ మాత్రమే కావలెను.) కాకాజీ కాలని, హన్మకొండ. సంప్ర: 9032753764
AJW-243417

WANTED
★ WANTED DELIVERY BOYS WITH OWN BIKE AND MOBILE, HANAMKONDA. CONTACT : 9849262529
AJW-243418

WANTED
★ Wanted Female Actors. Age : 18 to 25 Years & Professional Cameraman & DOP Contact : 8897361521
AJW-243142

WANTED TEACHERS
★ Wanted Teachers 1st to 7th Telugu, Hindi, English Teachers and Office incharge with basic computer and Social Media Knowledge. Gopalpur, HNK. Send Resume to No: 9392939652
AJW-243066

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్ SPR స్కూల్‌కు దగ్గరలో Stilt plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంటులో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర: 7660008666, 8309035091
AJW-27936

PLOT FOR SALE
★ కేవలం 500/- EMI తో 121 గజాల పండ్ల మొక్కలతో రిసార్ట్ ఫెసిలిటీతో పక్క డాక్యుమెంట్స్ గల ఫ్లాట్ మీ సొంతం చేసుకోండి .సంప్ర: 9390111828, 9618372299
AJW-243416

SHUTTER FOR SALE
★ వరంగల్ చౌరస్తాలో విక్టరీ ఎస్టేట్ నందు గల షట్టర్ నెం.7 & 8 (రెడిస్ కలర్ ల్యాబ్ వెనుక) అమ్మబడును. సంప్ర: 9849404363
AJW-243135

LEASE / SALE
★ హన్మకొండ కుమార్‌పల్లిలో 50 సం|| నుండి రన్నింగ్‌లో గల అర్హిలైన్ ఫుడ్ బేకరీ ఫాస్ట్‌ఫుడ్ షాప్ లీజ్ / సేల్‌కి కలదు. మరియు HNK చౌరస్తాలోని మ్యా శ్రీనివాస్ బార్ & రెస్టారెంట్‌లో మెయిటర్ & క్యాంటీన్ నడుపుటకు వర్కర్స్ కావలెను. సంప్ర: 8686163213, 9182832959
AJW-243137

TO - LET
★ కొత్తగా నిర్మించిన DNL రెసిడెన్షియల్ 3rd Floor లో 2BHK అద్దెకు ఇవ్వబడును. Govt Employeesకు ప్రాధాన్యత, కారు పార్కింగ్ సౌకర్యం కలదు. దేశాయిపేట రోడ్, టీచర్స్ కాలనీ, వరంగల్ సంప్ర సెల్ : 94407 21207
AJK-238646

CHANGE OF NAME
★ I am Sandhya Rani Jeejula, R/o 2-5-790/1, Subedari, Dist-Warangal has changed my minor duaghter's name from Sai Gnyanika Pathukula to Sai Gnyanika Jeejula for Date of Birth & Aadhar update and for all future purposes.
AJH-2909

CHANGE OF NAME
★ I am Sandhya Rani Jeejula, R/o 2-5-790/1, Subedari, Dist-Warangal has Changed my minor son's name from Sai Tejas Pathukula to Sai Tejas Jeejula for Date of Birth & Aadhar update and for all future purposes.
AJH-2910

పోయినవి
★ పోశాల అవని, తండ్రి : ప్రభాకర్, గ్రా|| & మం|| పరకాల, జిల్లా : హనుమకొండ గారి SSC ఒరిజినల్ Memo, ఇంటర్ ఒరిజినల్ Memo, మరియు B.Tech Marks Memo and Provisional సర్టిఫికేట్స్ హనుమకొండ నుండి పరకాలకు వస్తుండగా పరకాల బస్టాండ్ సమీపంలో పోయినవి. దొరికినవారు సంప్ర: 9010020201
AJW-243178

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

‘మెట్రో రైలు’ పట్టాలెక్కేనా..?!

- 2019లో మెట్రో రైలుకు రూ.1,341 కోట్ల అంచనాలతో డీపీఆర్
- కేంద్రంపై ఒత్తిడి లేక నగరవాసులకు కలగానే మెట్రో ప్రయాణం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

రాష్ట్రంలో అతిపెద్ద రెండో నగరంగా ఉన్న వరంగల్ ఇటీవల కాలంలో భారీగా విస్తరిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా 8,30,281 మంది. ప్రస్తుత 2025 లెక్కల ప్రకారం 11,24,336 జనాభా ఉండగా, 2040 వరకు 15,66,982 జనాభా పెరుగుతుందని అంచనా వేశారు. అలాగే 2055 వరకు 21,31,762 జనాభా పెరుగుతుందని అధికారుల అంచనా. ఇప్పటికే 2వేలకు పైగా కాలనీలు ఏర్పడ్డాయి. వరంగల్ బస్టాండ్ నుంచి పోచమ్మమైదాన్ వరకు, ములుగు రోడ్డు నుంచి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వరకు, అంబేద్కర్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు, ఫాతిమానగర్ నుంచి కాజీపేట వరకు భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఇవే రూట్లు కాకుండా, ధర్మారం నుంచి కాశిబుగ్గ మీదుగా పోచమ్మమైదాన్ వరకు, కాకతీయ యూనివర్సిటీ నుంచి పెద్దమ్మగడ్డ మీదుగా ములుగు రోడ్డు వరకు కూడా ట్రాఫిక్ కష్టాలు పెరిగాయి. హంటర్ రోడ్డు నుంచి ఖమ్మం వెళ్లే దారిలో కూడా ట్రాఫిక్ కష్టాలు తప్పటం లేదు.



మామునూరులో విమానాశ్రయం వస్తుండటంతో ఈ ప్రాంతంలో నూతన కాలనీలు పెరుగుతున్నాయి. కొత్తగా గీసుకొండ, సంగెం మండలాల మధ్య కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు రావటంతో ఇక్కడ సుమారు 2లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. దీంతో ఈ ప్రాంతం మొత్తం నగరంతో అనుసంధానం కానుంది. ఇలా నగరం విస్తరిస్తుండటంతో రాకపోకలపై ప్రభావం పడుతోంది. గతంలో వందకు పైగా లోకల్ బస్సులు నగరంలో చక్కర్లు కొట్టేవి. ప్రస్తుతం లోకల్ బస్సుల సంఖ్య భారీగా తగ్గటంతో ప్రయాణికులు ఆటోలు, ఇతర ప్రవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వాహనాల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. వ్యయంతో కూడా ప్రయాణం కావటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ తరహాలో వరంగల్‌లో కూడా మెట్రోరైలు సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే డిమాండ్ బలంగా తెరపైకి వస్తోంది.

అటకెక్కిన ప్రతిపాదనలు

నగరం విస్తరిస్తుండంతో హైదరాబాద్ తరహాలో మెట్రో రైల్ ఏర్పాటుపై గత ప్రభుత్వం సర్వే నిర్వహించింది. 2019 డిసెంబరు 24వ తేదీన అధికారులు కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి వరంగల్ రైల్వేస్టేషన్ వరకు 15.5కిలో మీటర్ల వరకు మెట్రో రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వరంగల్ మెట్రో నియో ప్రాజెక్టుగా నామకరణం కూడా చేశారు. ‘కుడా’ నిర్వహణలో ఈ రైల్‌ను నిర్వహించాలని అప్పట్లో నిర్ణయించారు. లైట్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఎల్ఆర్‌టీఎస్) ద్వారా ఒకే దశలో ప్రాజెక్టు పూర్తి చేయాలని డీపీఆర్ రూపొందించారు. 2025లో ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు రూ.1,341కోట్ల అంచనా వ్యయంతో వరంగల్ మెట్రో రైల్‌కు రూపకల్పన చేశారు. కాజీపేట రైల్వేస్టేషన్ నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు 15.5కి.మీల దూరంలో 7.1కిలో మీటర్లు రోడ్డు మార్గంలో 8.4కి.మీలు ఆకాశమార్గంలో రైల్వేట్రాక్ నిర్మించాలని నిర్ణయించారు. 2041నాటికి వరంగల్ జనాభా 20లక్షలకు చేరుకుంటుందని అప్పటి అంచనాలతో మహారాష్ట్రలోని నాసిక్ నియో మెట్రో తరహాలో వరంగల్‌లో నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు.

రబ్బరు టైర్లపై నడవటం నియో మెట్రో రైల్ ప్రత్యేకత. విద్యుత్ వ్యయం కూడా భారీగా ఆదా అవుతుందని అంచనావేశారు. కాగా, 21 స్టేషన్లను ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. వీటిలో కాజీపేట రైల్వేస్టేషన్, ఫాతిమానగర్, ఎన్ఐటీ, అటవీశాఖ కార్యాలయం, సుబేదారి, రోహిణి ఆస్పత్రి, అదాలత్, నక్కలగుట్ట, అంబేద్కర్ జంక్షన్, పోలీస్ కమిషనరేట్, ప్రసూతి ఆస్పత్రి, హనుమకొండ చౌరస్తా, అలంకార్ జంక్షన్, ములుగు రోడ్డు, కేఎంసీ, ఎంజీఎం, పోచమ్మమైదాన్, ఎల్‌బీ నగర్, కాశిబుగ్గ, వెంకట్రామ టాకీస్, వరంగల్ రైల్వేస్టేషన్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేశారు. 2021 మార్చిలో వరంగల్ మెట్రో నియో రైలు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి లేకపోవటంతో వరంగల్ మెట్రోకు గత ఐదారేళ్లుగా బ్రేక్ పడిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

మెట్రో రూట్ మార్చాల్సిందే..?

వరంగల్ నగరానికి మెట్రో రైల్ కోసం ఓరుగల్లు ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలని నగరవాసులు కోరుతున్నారు. 2019 నాటి ప్రతిపాదనను మార్చి కొత్త రూట్లతో ప్రతిపాదనలు చేయాలని కోరుతున్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి కాకుండా రాంపూర్ నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ మీదుగా మామునూరు ఎయిర్‌పోర్టు వరకు కొత్త రూట్‌ను ప్రతిపాదన చేయాలని కోరుతున్నారు. వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్కు వరకు లైన్‌ను పొడిగించేలా ప్రణాళిక రూపొందిస్తే.. భవిష్యత్తులో మెట్రో విస్తరణకు ఉపయోగపడుతుందనే చర్చ నడుస్తోంది.

అభివృద్ధికి అనుసంధానం

మెట్రో రైల్ వస్తే వరంగల్ నగరానికి కొత్త కళ వస్తుందనే వ్యాఖ్యలు ఉన్నాయి. హైదరాబాద్ తరువాత అత్యంత వేగంగా వరంగల్ నగరం అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే సిద్ధంగా ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్కును పీఎం శ్రీ మిత్ర పథకంలో చేర్చింది. దీంతో భవిష్యత్తులో భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండటంతో సుమారు రెండు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల రానున్నాయి. దీంతో ఈ ప్రాంతానికి కూడా మెట్రో రైల్ సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలాగే మామునూరు ఎయిర్‌పోర్టుకు చకచకా పనులు జరుగుతున్నాయి. 2027నాటికి ఎయిర్‌పోర్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎయిర్‌పోర్టుకు వెళ్లేందుకు మెట్రో సేవలు అవసరం పడతాయనే చర్చ జరుగుతోంది. అలాగే మడికొండలోని ఐటీ పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరుపుతోంది. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వరంగల్ నగరానికి మెట్రో రైల్ అనేది అత్యవసరమనే చర్చ ఉంది.

పర్యావరణ హితం గోమయం గణేశుడు

- 16ఏళ్ల పాటు మట్టి వినాయక విగ్రహం
- గత పదేళ్లుగా గోమయం విగ్రహం
- కాళేశ్వరంతో పాటు సప్త నదుల జలంతో అభిషేకాలు



మహబూబాబాద్‌లో శ్రీమహాలక్ష్మీగణపతి సేవా ట్రస్టు ఏర్పాటు చేసిన గోమయం వినాయక విగ్రహం

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా శ్రీమహాలక్ష్మీగణపతి సేవా ట్రస్టు బాధ్యులు వినాయక చవితి ఉత్సవాల్లో దశాబ్ద కాలంగా గోమయం వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఉత్సవాలు ప్రారంభించిన మొదటి సంవత్సరం నుంచి పర్యావరణ పరిరక్షణ కోసం 16 సంవత్సరాల పాటు మట్టి వినాయక విగ్రహం ఏర్పాటు చేయగా, పదేళ్ల నుంచి గోమయ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఎస్వీ నాగేశ్వర్‌రావు, సోమ శ్రీనివాస్, శ్రీరంగం రామారావు, సోమ రాంబాబు 2000వ సంవత్సరంలో శ్రీమహాలక్ష్మీ గణపతి సేవా ట్రస్టును స్థాపించి ఏటా వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ట్రస్టు స్థాపించిన నాటి నుంచి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించిన ట్రస్టు బాధ్యులు 2016లో మరో అడుగు ముందుకు వేసి పదేళ్లుగా పర్యావరణ హితం గోమయం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ వస్తున్నారు.

విగ్రహం తయారీ ఇలా..

చెరువుల్లో నిమజ్జనం చేశాక వెంటనే కరిగిపోయి పర్యావరణానికి హాని కలగకుండా గోమయం విగ్రహాన్ని నెలకొల్పుతున్నారు. గోమయం(ఆవుపేడ), గోపంచకం(మూత్రం), చింతగింజల పౌడర్, వేపాకు పేస్టు, పసుపుతో విగ్రహాన్ని తయారు చేస్తున్నారు. ఏటా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తయారు చేసిన గోమయం విగ్రహాన్ని ట్రస్టు బాధ్యులు కొనుగోలు చేసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాల్లో ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ గోమయం విగ్రహం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు. విగ్రహాన్ని చెరువులో నిమజ్జనం చేశాక త్వరితగతిన కరిగిపోవడంతో పాటు ఆవుపేడ, గోపంచకం, వేపాకు పేస్ట్, పసుపు, చింతగింజల పౌడర్‌తో తయారు చేయడంతో నీళ్లలో ఉన్న క్రిమికీటకాలు నశించి పోతాయని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి హాని కలుగకుండా గోమయం విగ్రహం ఎంతగానో దోహదపడుతుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఏటా వినాయక విగ్రహం వద్ద ఉదయం పూజ వేళలో కాళేశ్వరం నుంచి ప్రత్యేకంగా తీసుకవచ్చిన గంగాజలంతో వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ 21రకాల అభిషేకాలు నిర్వహించారు. ఈ సంవత్సరం కాళేశ్వరంతోపాటు ఏడు సప్త నదుల జలాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విగ్రహాన్ని దర్శించుకుంటున్నారు.

బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

వేలేరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆరోపించారు. శుక్రవారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయని, ప్రభుత్వం సరైన సమీక్ష నిర్వహించకపోవడం వల్ల దేవాదుల, కాళేశ్వరం కింద ఉన్న పంట పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రాజెక్టులకు సంబంధించిన మోటార్లను ఆన్ చేయకపోతే బీఆర్ఎస్ కార్యకర్తలే మోటార్లను ఆన్ చేస్తారని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు హెచ్చరిక చేయడంతో గోదావరి వద్ద మోటార్లను ఆన్ చేశారన్నారు. రైతుల సమస్యలను బలంగా ప్రస్తావించేందుకు రైతుల పక్షాన ఈనెల 31న వేలేరు మండలం నుంచి గండరామారం వరకు పాదయాత్ర చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ పాదయాత్రను మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రారంభించనున్నట్టు చెప్పారు. యూరియా కోసం రైతులు క్యూలో నిలబడి ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాత్రం యూరియా కొరత లేదని అబద్దాలు చెబుతూ కాలం గడుపుతున్నారని రాజయ్య విమర్శించారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టం

- ఆర్టీఐ చట్టం కమిషనర్లు అయోధ్యరెడ్డి, శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న అయోధ్యరెడ్డి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం కోసమే సమాచార హక్కు చట్టం వచ్చిందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్టం 2025పై వివిధ శాఖల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని, ఇందులోని అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందించిన జిల్లాల్లో వరంగల్ జిల్లా ఒకటని, సంబంధిత అధికారులు ప్రజలకు సకాలంలో పూర్తి సమాచారాన్ని అందించాలన్నారు.

ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా చూడాలని, గడువు లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. మూడు సంవత్సరాల నుంచి 17వేల ఆర్టీఐ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకే జిల్లాల్లో పర్యటిస్తున్నామని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బీ, సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయన్నారు. జిల్లాస్థాయిలో ప్రతీ మూడు నెలలకు ఒకసారి చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ.. జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

అంతకుముందు కలెక్టరేట్‌కు విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు కలెక్టర్ సత్యశారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్ పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, డీఆర్‌వో విజయలక్ష్మి, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహ అంచనా పరీక్షలు

- సీడబ్ల్యూపీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏడీసీపీ సర్వే చేసిన నిపుణులు



ఎగువ ప్రవాహంలో ఏడీసీపీ సర్వే నిర్వహిస్తున్న సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణులు

మహదేవపూర్ రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద శుక్రవారం నీటి ప్రవాహఅంచనాను గుర్తించే ఏడీసీపీ(అకౌస్టిక్ డాప్లర్ కరెంట్‌ప్రొఫైలర్) సర్వే నిర్వహించారు. పూణేకు చెందిన సీడబ్లూపీఆర్ఎస్ (సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్) సైంటిస్టు నాగరాజ్ టీం ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. మేడిగడ్డ బ్యారేజీని సముద్రమట్టానికి 88 మీటర్ల ఎత్తులో నిర్మించగా బ్యారేజీ పూర్తి లెవల్‌లో వరద ప్రవాహం ఉన్నప్పుడు ఆ తీవ్రత ఎలా ఉంటుందో గుర్తించడానికి ఈసర్వే నిర్వహించినట్లు ఇంజనీర్లు తెలిపారు. బ్యారేజీ ఫుల్ రిజర్వాయర్ లెవల్ 100 మీటర్లు కాగా శుక్రవారం 97.30 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుండడంతో ఈ పరీక్షలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 88 మీటర్ల నుంచి 100 మీటర్ల ఎత్తులో ప్రవాహం ఉన్నప్పుడు ప్రతి పాయింట్ వద్ద ఈ పరీక్షను నిర్వహించి ఏ పాయింట్ వద్ద ప్రవాహ తీవ్రత ఎలా ఉందో గుర్తించనున్నట్లు తెలిపారు. బ్యారేజీ కుంగిన మొదట్లోనూ ఈ పరీక్షలు నిర్వహించినప్పటికి ఎన్‌డీఎస్‌ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) తుది నివేదిక మేరకు ఈ పరీక్షలు చేపట్టినట్లు చెప్పారు. గత నెల 24న ఒకమారు, ఈనెల 5న మరోమారు బ్యారేజీ వద్ద పరీక్షల నిమిత్తం పరిశీలన చేసిన సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పరీక్షించేందుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. వారి వెంట డీఈఈ సురేష్, ఇతర ఇంజనీర్లు ఉన్నారు.

భళా.. ఏఆర్, వీఆర్ ల్యాబ్

- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు వర్చువల్ రియాలిటీ దన్ను
- ఉమ్మడి జిల్లాలో 11 పాఠశాలల్లో ల్యాబ్‌ల ఏర్పాటు

వరంగల్ ఎడ్యుకేషన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పీఎంశ్రీ పథకం ద్వారా ఇప్పటికే అనేక పాఠశాలల్లో మెరుగైన ప్రమాణాలను చేకూరుస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 164 పాఠశాలలను ఎంపిక చేసి వాటిల్లో ఏఆర్ (అగ్మెంటెడ్ రియాలిటీ), వీఆర్ (వర్చువల్ రియాలటీ) ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సైతం 11 పీఎంశ్రీ పాఠశాలలను ఎంపిక చేసి వాటిల్లో ఏఆర్, వీఆర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తోంది. పాఠశాలల్లో ఏఆర్, వీఆర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు సంక్లిష్టమైన విషయాలను సులభంగా అర్థం చేసుకోవడానికి విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. ఏఆర్, వీఆర్ ల్యాబ్‌లు విద్యార్థులు స్వయంగా ప్రయోగాలు చేయడానికి రిమోట్‌గా సహకరించడమే కాకుండా విద్యార్థులు వారి సొంత వేగంతో విషయాలు నేర్చుకోవడానికి ఈ ల్యాబ్‌లు దోహదం చేస్తాయి. ఈ ల్యాబ్‌లు బోధన, పుస్తకాల ద్వారా నేర్చుకోవడానికి బదులుగా విద్యార్థులను వాస్తవిక ప్రపంచంలో అనుభవించేలా చేస్తాయి. ఫిజిక్స్, బయాలజీల్లోని సంక్లిష్ట విషయాలను 3డిలో చూడటం ద్వారా సులభంగా నేర్చుకోవచ్చు. ఖరీదైన, ప్రమాదకరమైన ప్రయోగాలను సురక్షితంగా వర్చువల్ వాతావరణంలో చేయవచ్చు. ఈ ల్యాబ్‌ల ద్వారా విద్యార్థులు వ్యక్తిగత అభ్యసన అనుభవాలను పొందవచ్చు.

ఉమ్మడి జిల్లాలో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల్లో కలిపి మొత్తం 11 పీఎంశ్రీ పాఠశాలలను ఎంపిక చేసి ఏఆర్, వీఆర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తోంది. వరంగల్ జిల్లా నర్సంపేటలోని బాలికల జడ్పీహెచ్ఎస్‌తో పాటు రాయపర్తి మండలంలోని కొండూరు జడ్పీహెచ్ఎస్‌లో ఏఆర్, వీఆర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే హనుమకొండ జిల్లాలో ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి జడ్పీహెచ్ఎస్, కాజీపేట మండలం మడికొండ జడ్పీహెచ్ఎస్‌లో, జనగామ జిల్లాలో జనగామ మండలం దామరంచ జడ్పీహెచ్ఎస్‌లో, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం జడ్పీహెచ్ఎస్‌లో, ములుగు జిల్లాలో ఏటూరునాగారం జడ్పీహెచ్ఎస్‌తో పాటు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గర్ల్స్ జడ్పీహెచ్ఎస్, తొర్రూరు జడ్పీహెచ్ఎస్, దంతాలపల్లి జడ్పీహెచ్ఎస్‌తో పాటు గూడూరు మండలం పొనుగోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏఆర్, వీఆర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

నకిలీ పాస్‌పుస్తకాల ముఠా గుట్టురట్టు

- ముగ్గురు నిందితుల అరెస్టు
- 23 నకిలీ పాస్‌పుస్తకాలు.. ల్యాప్‌టాప్, కంప్యూటర్ స్వాధీనం



కురవి పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

కురవి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : కొంతమంది రైతులను మభ్యపెట్టి మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తామంటూ ఒక్కో పాస్‌బుక్‌కు రూ.10వేలు వసూలు చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు మహబూబాబాద్ జిల్లా కురవి పోలీసులు. ఈ ముఠా అరెస్టుకు సంబంధించి మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు కురవి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం వివరాలు వెల్లడించారు. కురవి మండలం మంచ్యాతండాకు చెందిన మూడ్ బాలాజీ, మహబూబాబాద్ మండలం అమనగల్ కస్నాతండాకు చెందిన బానోత్ హరికిషన్, జఫర్‌ఘడ్ మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన బానోత్ వర్ధన్‌లు కలిసి ఒక ముఠాగా ఏర్పడి నకిలీ పాస్‌పుస్తకాలు, నకిలీ 1బీ, ఈసీలు తయారు చేస్తున్నారు. ఇలా కురవి యూనియన్ బ్యాంకు ద్వారా ఒకరికి, డోర్నకల్ యూనియన్ బ్యాంకు ద్వారా ఆరుగురికి, మహబూబాబాద్ యూనియన్ బ్యాంకు ద్వారా ఒకరికి, మహబూబాబాద్ కెనరా బ్యాంకులో ముగ్గురికి మొత్తంగా రూ.16.90 లక్షల విలువ గల రుణాలను నకిలీ పాస్‌పుస్తకాలతో ఇప్పించారు. మరో రూ.కోటి వరకు రుణాలు ఇప్పించేందుకు ముఠా ప్రణాళిక రూపొందించగా కచ్చితమైన సమాచారం మేరకు ఎస్సై గండ్రాతి సతీష్ వారిని వలపన్ని పట్టుకున్నారు. వారి నుంచి 23 నకిలీ పుస్తకాలు, ల్యాప్‌టాప్, రెండు ప్రింటర్లు, ఒక కంప్యూటర్, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్సై సతీష్ పాల్గొన్నారు.

అంతా సన్నాలమయం

- సన్న వడ్లకు సై.. దొడ్డు వడ్లకు నై.. అంటున్న అన్నదాతలు
- భూపాలపల్లి జిల్లాలో 90 శాతానికి పైగా సన్నరకాల వరి సాగు
- బోనస్‌తోపాటు రేషన్‌లో సన్నబియ్యం ఇవ్వడంతో పెరిగిన విస్తీర్ణం
- ఈ వానాకాలం సీజన్‌లో 1.12 లక్షల ఎకరాల్లో వేయనున్న వరి



నారు తీస్తున్న కూలీలు

కాటారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : అంతా రామమయం.. అన్న సినిమా పాటలాగా ఈ వానాకాలం సీజన్‌లో అంతా ‘సన్నాల’మయమే.. అంటూ అన్నదాతలు సన్న రకాల వరి సాగుకు సై అంటూ.. దొడ్డు వడ్లు నై.. అంటున్నారు. భూపాలపల్లి జిల్లాలో గతంలో ఎన్నడూలేని విధంగా సన్నవడ్ల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఈ వానాకాలం సీజన్‌లో దాదాపు 1.12లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు కానుండగా, సుమారు 1లక్షకు పైగా ఎకరాల్లో సన్నాలే సాగు కానుండటం విశేషం. కాటారం మండలంలో 12,500 ఎకరాల్లో వరి సాగు కానుండగా ఇందులో సుమారు 11వేలకు పైగా ఎకరాల్లో సన్న రకాలే సాగు కానుంది. గతానికి భిన్నంగా రైతులు వరి సాగులో దొడ్డు రకాల వైపు విముఖత చూపుతూ వ్యయప్రయాసల కోర్చి సన్న రకాలకే మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసాలో భాగంగా సన్న రకం వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తోంది. ఈ వానా కాలం సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సైతం బోనస్ వర్తించనుండటంతో సన్న రకాల సాగు విస్తీర్ణం పెరిగింది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో రైతులు ‘సన్నాల’కే సై అంటున్నారు.

జిల్లాలో 40 వెరైటీలకు పైగా సన్న రకాలు సాగవుతుండగా ప్రధానంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రకాలైన ఎంటీయూ-1064, 1224, 1271, 1282, 1262, జేజీఎల్-1798, హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎం-1638, బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048(తెలంగాణ సోనా), డబ్ల్యూజీఎల్-962, డబ్ల్యూజీఎల్-44లతోపాటు ప్రైవేట్ విత్తన కంపెనీలకు చెందిన జైశ్రీరాం, కావేరి చింటూ, ప్రైజ్, టిల్లూ, జీనెక్స్ చిట్టిపొట్టి, లిల్లీపుట్, ధనిష్ఠ, సూపర్ అమన్, అన్నపూర్ణ, బయోసీడ్-504, పల్లవి, అంకుర్-101, ఆమని, అమోఘ్ తదితర రకాలను రైతులు సాగు చేస్తున్నారు. ఎంటీయూ-1224, 1271, 1282, 1262, ఆర్ఎన్ఆర్-15048(తెలంగాణ సోనా)రకాలకు డిమాండ్ పెరిగి జిల్లా విస్తీర్ణంలో సుమారు 60వేల ఎకరాలకు పైగా సాగు అవుతుండటం విశేషం. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సన్నబియ్యం వండిపెడుతున్న నేపథ్యంలో ఈ సీజన్‌లో ఇబ్బడిముబ్బడిగా సన్నరకాల వరి సాగు పెరగడంతో రాష్ట్రంలో సన్నబియ్యం కొరత తీరనుందని ప్రభుత్వం భావిస్తోంది.



మొలకెత్తిన వడ్లను చల్లుతున్న రైతు

చెరువుల కిందనే దొడ్డు వడ్లు సాగు..

ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణంలో సన్న వడ్ల రకాలే 90 శాతానికి పైగా సాగు కానుండగా, కేవలం సుమారు 10వేల ఎకరాల్లోనే దొడ్డు రకం వడ్లు సాగు అవుతున్నట్లు వ్యవసాయాధికారుల అంచనా. బోర్లు, బావుల కింద 98 శాతం సన్న రకం వరి సాగు చేస్తుండగా నాట్లు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఆయకట్టు విస్తీర్ణం అధికంగా ఉన్న చెరువుల కింద లోతట్టు ప్రాంతాల్లో స్వల్ప, మధ్యకాలిక రకాలైన సన్న వడ్లు సాగు చేస్తే కోతల సమయంలో బురదతో ఇబ్బందిగా మారుతుందని రైతులు కొన్ని చోట్ల దొడ్డు రకం వడ్లు సాగు చేస్తున్నారు. దీంతో చెరువుల కిందనే అక్కడక్కడా ఎంటీయూ-1001, 1061, 1075, కేఎన్ఎం-1153, 1156 వంటి దొడ్డు రకం వడ్లను సాగు చేస్తున్నారు.



నాటు వేస్తున్న కూలీలు

సన్నబియ్యానికి తగ్గిన డిమాండ్

ఈ ఏడాది బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలు గతేడాదితో పోలిస్తే తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు. వడ్లకు రూ.2200 నుంచి రూ.2500 వరకు ధర పలకగా, సన్న రకం పాత బియ్యానికి క్వింటాల్‌కు రూ.4000-5000 వరకు ధర పలుకుతోంది. కొన్ని దొడ్డు రకాల వడ్లకు మార్కెటింగ్‌లో ఇబ్బందులు తలెత్తడం, సన్నరకాల వడ్లు, బియ్యం విక్రయాలకు ఇబ్బంది ఉండదనే ఆలోచనతో రైతాంగం సన్నాల దిక్కు ఆసక్తి చూపిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉన్నా ప్రైవేట్ వ్యాపారులకు అమ్మేయొచ్చని అన్నదాతలు ఆలోచిస్తున్నారు. వడ్లను మిల్లుల్లో పట్టించి బియ్యం సైతం విక్రయించవచ్చని అభిప్రాయంతో ఉన్నారు. బోర్లు, బావుల కింద వరినాట్లు దాదాపు పూర్తి కాగా, చెరువులు, కుంటల కింద నాట్లు ముమ్మరమయ్యాయి. పలువురు రైతులు నాట్లు వేయించడం కాకుండా వెదజల్లే పద్ధతి(బ్రాడ్‌కాస్టింగ్ మెథడ్)లోనూ వరిని సాగు చేస్తున్నారు. కొద్దిగా మొలకెత్తిన వడ్లను పొలంలో చల్లే ప్రక్రియ జరుగుతుంది.

సన్న రకాలకు పెట్టుబడి అధికం..

యాసంగిలో సన్న రకాల సాగు మరీ తక్కువగా ఉంటుండగా, వానా కాలం సీజన్‌లో సాధారణంగా సాగు విస్తీర్ణంలో 40-50 శాతం మధ్య సన్న రకాల వడ్లు సాగవుతాయి. దొడ్డు వడ్ల వెరైటీలతో పోలిస్తే సన్న రకం వరి సాగుకు పెట్టుబడి అధికమవుతుంది. సన్న రకాలకు తెగుళ్లు, చీడపీడల బాధ ఎక్కువగా ఉంటుండగా నివారణ, నియంత్రణ కోసం పురుగు మందులు స్ప్రే చేయాల్సి ఉంటుంది. దొడ్డురకం వరి దిగుబడితో పోలిస్తే సన్న రకాలు తక్కువ దిగుబడినిస్తాయి. అయినప్పటికీ సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ వస్తుండడంతో రైతులు సన్నాల సాగు వైపు అడుగేశారు. జిల్లావ్యాప్తంగా, కాటారం సబ్ డివిజన్‌లోనూ సన్న రకాల వడ్ల సాగు అధికంగా ఉందని జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయాధికారి బాపురావు, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ వెల్లడించారు.

రైతులకు యూరియా అందించాలి

● తెలంగాణ రైతు సంఘం డిమాండ్

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : రైతులపై కేంద్రప్రభుత్వం మొండి వైఖరి విడనాడి యూరియా అందించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ ముందు తెలంగాణ రైతు సంఘం నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ రైతు పండించిన ఆహారం అందరికి కావాలని, అయితే రైతు కష్టం మాత్రం ఎవరికి పట్టడం లేదని మండిపడ్డారు. ఏ రాష్ట్రంలో లేని వివక్ష తెలంగాణపై కేంద్రం చూపిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికి యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజారావు, కమిటీ సభ్యులు కోటయ్య, భూక్య లాలు, వీరన్న పాల్గొన్నారు.

'కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించాలి'

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని 15వ వార్డు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని సీపీఎం పటణ నాయకుడు, వన్‌టౌన్ కార్యదర్శి రావుల రాజు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పట్టణంలోని 15వ వార్డు పరిధిలో నిరుపేదలు నివసించే గిరి ప్రసాద్‌నగర్, ఆర్టీసీ కాలనీ, సుందరయ్యనగర్ తండా, బీటీఆర్ నగర్, రెడ్యానాయక్ కాలనీ, మల్లు స్వరాజ్యం కాలనీల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, విద్యుత్ స్థంబాలు లేక ఆయా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.3 కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాబు, విజయ్, శ్రీను, బలరాం, వినోద్, అశోక్, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

'అందరికి సంక్షేమ పథకాలు అందించాలి'

మహబూబాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : ఆదికర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 18 మండలాలు 92 గ్రామపంచాయతీల పరిధిలో అర్హులైన ప్రతీ గిరిజనులకు ఈ పథకాన్ని అందించేందుకు ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పీఎం జనరల్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్‌నిధి, యోజన రేషన్‌కార్డు, సికిల్ సెల్ టెస్టులు రాయడం, చేయడం, వందరోజుల పని దినాలు, ముద్ర యోజన కింద రుణాలు, ఫారెస్ట్ రైట్ యాక్ట్‌పైన విడతల వారీగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆర్డీవో గణేష్, డీడీ దేశీరాంనాయక్, డీవీహెచ్‌వో కిరణ్‌కుమార్, డీఎంఅండ్‌హెచ్‌వో రవిరాథోడ్, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



కేసముద్రంలో క్రీడాసామగ్రిని పంపిణీ చేస్తున్న డీఎస్పీ తిరుపతిరావు


మానుకోటలో కేక్ కట్ చేస్తున్న మా అసోసియేషన్ బాధ్యులు



మైనార్టీ గురుకుల పాఠశాలలో పాల్గొన్న మాజీ క్రీడాకారులు

'ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడారంగంలో రాణించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలోశుక్రవారం మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య మాట్లాడుతూ మేజర ధ్యాన్‌చంద్ భారత హాకీ జట్టుకు 1928 నుంచి 1936 వరకు ఒలంపిక్స్‌లో స్వర్ణపతకాలు అందించారని, ఆయన జన్మదినాన్ని జాతీయ హాకీ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత క్రీడారంగంలో ఇచ్చే అత్యున్నత పురస్కారం పద్మభూషన్‌తో ధ్యాన్‌చంద్‌ను పద్మభూషన్ భారతప్రభుత్వం గౌరవించిందని పేర్కొన్నారు. ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు, యువకులు క్రీడారంగంలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామ సంజీవరావు, నల్లు సుధాకర్‌రెడ్డి, పాలబిందెల మల్లయ్య, ఇనుగుర్తి సుధాకర్, వెలిశాల కుమారస్వామి, రవి, పరందామయ్య, శేఖర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, జిల్లా కలెక్టర్, జిల్లా యువజన క్రీడల అధికారి ఆదేశాల మేరకు జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు కుమారస్వామి, రాంబాబు, వీరన్న, నరేష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

● మహబూబాబాద్ మండలం కంబాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గిరిజ ఆధ్వర్యంలో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సోహెన్‌బీ, మల్లారెడ్డి, శివరాణి, తిరుపతి, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, వీరభద్రం, యుగంధర్, కవిత పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో..

● మరిపెడ హైస్కూల్‌లో జాతీయ క్రీడాదినోత్సవంను పురస్కరించుకొని హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్, తెలుగుభాష దినోత్సవం పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అనంతరావు, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, సుధా, మంజుశ్రీ, రామ్మోహన్, జనార్దనాచారి పాల్గొన్నారు.

● క్రీడలతోనే విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంఈవో రామ్మోహన్ రావు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల నుంచి వివిధ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. వాలీబాల్ కోచ్ వీరారెడ్డి, బండి రమేష్, ఇంచార్జ్ హెచ్‌ఎం గండి రమాదేవి, ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, వీరేందర్, శేఖర్, నవీన్, శంకర్, సమ్మరాజు, రాగిణి, శేషుకుమార్ పాల్గొన్నారు.

● కేసముద్రం స్టేషన్ జడ్పీ ఉన్నత పీడీ కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల వన్‌కే రన్‌ను డీఎస్పీ తిరుపతిరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.25వేల విలువైన హాకీ కర్రలు, వాలీబాళ్లు, కీడ్రా సామగ్రిని క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సీఐ సర్వయ్య, ఎస్‌ఐ మురళీధర్‌రాజ్, నాయకులు రావుల మురళి, అల్లం నాగేశ్వర్‌రావు, బండారు వెంకన్న, కదిరె సురేందర్, బండారు దయాకర్, కూరెల్లి సతీష్, హెచ్‌ఎం బి.రాజు, ఎంఈవో కాలేరు యాదగిరి, పాలిటెక్నికల్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నర్సయ్య, పీడీలు కొప్పుల శంకర్, దామల్ల విజయ్‌చందర్ పాల్గొన్నారు.

● విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉన్నతా స్థాయిలో రాణించాలని ఎస్సై రాజ్‌కుమార్, హెచ్‌ఎం సారయ్య సూచించారు. కొత్తగూడలో స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ చుంచ కొమ్మాలు, డాక్టర్ వాసం వీరాస్వామి, పెనుక ప్రభాకర్, రాజేందర్, సువర్ణపాక సుబ్బారావు, దేవేందర్ పాల్గొన్నారు.

● డోర్నకల్ మండంల తొడెళ్ల గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయుడు పానుగంటి లోకేందర్‌రెడ్డి తన సోదరుడు స్వరూప్‌రెడ్డి జ్ఞాపకార్థంగా క్రీడా దుస్తుల పంపిణీ చేశారు. ఎంఈవో లక్ష్మా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలోని టీడీఈఎంఎస్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

నెల్లికుదురు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సూచించారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసులలో ఉన్న వాహనాలను సంబంధిత యజమానులకు అప్పగించాలన్నారు. బ్లూకోర్ట్స్, పెట్రోకాల్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. జూదం, పీడీఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ క్రిష్ణకిషోర్, డీసీఆర్బీ సీఐ సత్యనారాయణ, సీఐ టి.గణేష్, ఎస్సై సీహెచ్.రమేష్‌బాబు, పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే కోరం

బయ్యారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : సమన్వయంతో పనిచేస్తూ మండలాభివృద్ధికి కృషి చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం బయ్యారంలోని రైతు వేదికలో మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖకు సంబంధించి ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాల సీజనల్‌లో ప్రజలకు ఇబ్బంది కలిగే విద్యుత్, వైద్యం, పారిశుధ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వరద ముప్పు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలోనే గ్రామాల్లో విధిగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జీపీ కార్యదర్శులను అడిగితెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు మరింత మెరుగుపర్చాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు 13 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, 33 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎంపీడీవో విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ నాగరాజు, సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ రాంబాబు, వెంకటేశ్వర్లుతో ఆయా శాఖాధిపతులు సువర్ణలరెడ్డి, రాంజీనాయక్, విజయ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

● గార్ల : ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సేవచేసి, ప్రభుత్వానికి పేరు తీసుకరావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో మండలస్థాయి అధికారుల రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గ్రామాల్లో రైతులకు యూరియా సక్రమంగా అందుతున్న తీరును వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారుల్లో అవగాహన తీసుకరావాలని కోరారు.. అనంతరం సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తహసీల్దార్ శారద, ఎంపీడీవో మంగమ్మ, కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌నాయుడు, యాకుబ్ పాష, బాబులాల్ నాయక్ పాల్గొన్నారు.


గార్లలో అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య

ఏసీబీ దూకుడు

(5వ పేజీ తరువాయి)

తీసుకుంటుండడా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

పోలీస్‌శాఖకు అవినీతి మరక..

మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గణేష్ ఓ బియ్యం వ్యాపారి నుంచి రూ. 4 లక్షలు డిమాండ్ చేసి రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఆ ఘటన మరువక ముందే డోర్నకల్ సర్కిల్ ఇనిస్పెక్టర్ బి.రాజేష్ ఓ బెల్లం వ్యాపారి నుంచి రూ. 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. పూర్వంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లోనే ఒక ఎస్సై, కేసముద్రం స్టేషన్‌లో మరో ఎస్సై లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఇలా పోలీసు అధికారులే అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరుకుతుండడంతో పోలీస్ శాఖకు అవినీతి మరక మాయని మచ్చగా మారుతుందని విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

మహిళా మృతి కేసులో ఒకరి అరెస్టు

మహబూబాబాద్ క్రైం, ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి) : ఓ మహిళా మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు టౌన్ సీఐ జి.మహేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాలప్రకారం. జిల్లాలోని బయ్యారం మండలం పెంకుతండాకు చెందిన ధరావత్ రమేష్ తనకు ఇదివరకే పరిచయం ఉన్న మహబూబాబాద్ పట్టణంలోని సీపీఐ కాలనీకి చెందిన ఓ మహిళను ఈనెల 23న మానుకోటలో తన ద్విచక్రవాహనం ఎక్కించుకొని కురవికి వెళ్తున్న క్రమంలో వారిద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. దీంతో బండి వెనుకాల కూర్చున్న సదరు మహిళా కిందపడి తీవ్రంగా గాయపడడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించి ఈ నెల 28నమృతి చెందడంతో మహిళా మృతికి కారణమైన దరావత్ రమేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతి

గంగారం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో మాజీ సర్పంచ్ మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి మడగూడెంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మడగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బీరబోయిన చెన్నయ్య (58) తన పొలంలో మోటారు నుంచి నీరు రావటంలేదని మోటారు వైర్లు సరిచేసే క్రమంలో విద్యుదాఘతంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు 1994లో మడగూడెం పంచాయతీకి సర్పంచ్‌గా పని చేశారు.

ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ మాదిగ

నెల్లికుదురు ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు గుండెపాక ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ శుక్రవారం పరామర్శించారు. గుండెపాక ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. మందకృష్ణ వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు తూళ్ల వెంకన్నమాదిగ, గుగ్గిళ్ల పీరయ్యమాదిగ, జాతీయ మాలమహానాడు నాయకులు ఆశోద భాస్కర్, కారం ప్రశాంత్ ,హెచ్ శ్రీనుమాదిగ హెచ్.అశ్విన్, హెచ్.రవిమాదిగ జిలుకర యాలాద్రి పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి

కేసముద్రం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు ముదిరాజ్ కులస్తులకు ప్రాధాన్యతనిస్తూ సీట్లు కేటాయించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ కోరారు. కేసముద్రం విలేజిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ మత్స్యకారులకు 50 ఏళ్లకే పింఛను ఇవ్వాలని, చేప పిల్లలు కాకుండా సొసైటీలకు నగదు బదిలీ చేయాలని కోరారు. ఈనెల 31న మహబూబాబాద్ బాలాజీ గార్డెన్స్‌లో జిల్లాస్థాయి విస్తృత సమావేశానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్, ఇతర రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారని తెలిపారు.

సామూహిక కుంకుమ అర్చనలు

మరిపెడ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : వినాయక నవరాత్రుల ఉత్సావాలలో భాగంగా శుక్రవారం మరిపెడలోని రామాలయం, ఆర్ఎస్ ప్లాజా, పద్మశాలీలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మహిళ భక్తులు సామూహిక కుంకుమ అర్చన పూజలు జరిపారు. వేద పండితులు ప్రత్యేక మంత్రోచ్ఛరణ జరిపి గణేశ్‌డికి అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా ముఖ్య సలహాదారుడిగా సమ్మయ్య

నర్సింహులపేట, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : మహబుబాబాద్ జిల్లా ఉద్యమకారుల ఫోరం ముఖ్య సలహాదారుడిగా సమ్మెట సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు సీమా శ్రీనివాస్‌రావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్, అధికార ప్రతినిధి చల్ల వెంకన్నలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర ఎనలేనిదని, ఉద్యమకారుల వలనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఆనాడు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు కడుపేదరికంలో బతుకుతున్నారని వారందరిని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. జిల్లాలోని ఉద్యమకారుల హక్కుల కొరకు అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు.

రెండు లారీలు ఢీ..

● క్యాబిన్‌లో ఇరుక్కపోయిన డ్రైవర్

● డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసిన ఎమ్మెల్యే

మరిపెడ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : రెండు లారీలు ఢీకొని ఓ లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కపోయి స్వల్పంగా గాయపడ్డ సంఘటన గురువారం రాత్రి నేషనల్ హైవేపై మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లారీలు ఢీకొన్న శబ్దం విని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ తన అనుచరులతో ఘటన స్థలికి చేరుకున్నారు. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కపోయిన విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే ఆ డ్రైవర్‌ను కాంగ్రెస్ కార్యకర్తల సహాయంతో సురక్షితంగా బయటికి తీశారు. ఖమ్మం వైపు నుంచి చేపల లోడ్‌తో వరంగల్ వెళుతున్న లారీని వెనుకనే పేపర్ రీల్స్ లోడ్‌తో వస్తున్న లారీ ఢీకొంది. ఢీకొన్న లారీ డ్రైవర్ నవీన్ (నూజివీడ్ ఏపీ) ఆ లారీ క్యాబిన్‌లో ఇరుక్కపోయారు. ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసుకరావడంతో డ్రైవర్‌కు పెను ప్రమాదం తప్పింది. ఎమ్మెల్యేను పలువురు ప్రశంసించారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దు

రాష్ట్ర మోడల్ స్కూల్ సొసైటీ జేడీ దుర్గాప్రసాద్

మరిపెడ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని రాష్ట్ర మోడల్ స్కూల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ స్కూల్ రికార్డులను చెక్ చేశారు. మధ్యాహ్న భోజన వంటలను తనిఖీ చేశారు. విద్యార్థులు విద్య సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల మెయింటెన్స్ డైరీలను చూశారు. స్కూల్ డైరీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ అక్తర్‌పాషా, టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద మూడోరోజు శుక్రవారం కమిటీ నిర్వాహకులు, యువజన సంఘాలు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండపల్లి కరుణాకర్‌రెడ్డి-శ్రీలత దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, రామసహాయం వెంకట్‌రెడ్డి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, యాళ్ల పుష్పలతారెడ్డి, పరకాల హేమలతారెడ్డి, జెర్రిపోతుల వెంకన్న, మంగళంపల్లి కన్న, మార్నేని రఘు, కట్ల వెంకన్న, గార్లపాటి జయపాల్‌రెడ్డి, మాలిని రంగారెడ్డి, బాలునాయక్, వాకిటి నర్సిరెడ్డి, సింగం లింగన్న, బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, మైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అనిల్‌చారి, బాబు, సత్యనారాయణ, వేణు, లక్ష్మయ్య, ఉప్పలయ్య, అశోక్‌రెడ్డి, రమేష్, వీరస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కృష్ణవేణిని మహిళలు ఘనంగా సన్మానించారు. ఉత్సవ కమిటీ బాధ్యులు, మహిళా సభ్యులు పుప్పాల హైమావతి, ఎడ్ల ప్రవీణ, సింగం నవిత, సరిత, అనిత, ఉమా, రజిత, పద్మ, నాగమణి, లక్ష్మీ, శ్రీలత, సునందదేవి పాల్గొన్నారు.

● ఆర్టీసీ కాలనీ వినాయక విగ్రహం వద్ద మహిళలు కుంకుమార్చక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అచ్చమ్మ, యాదలక్ష్మీ, పద్మ, నీరజ, విజయ, మంజుల, నాగమణి, అరుణ, పున్నమ్మ, ఉమ, విమల, శ్రీలత, లక్ష్మీ, రమ్య, మణెమ్మ, ప్రణతి, మహేశ్వరీ, సంధ్య, కావ్యశ్రీ, సునిత పాల్గొన్నారు.


ఆర్టీసీ కాలనీలో వినాయకుడి విగ్రహం వద్ద కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

'బండి' జోరుకు బ్రేకులు

అక్రమాస్తుల కేసులో ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వరరావు అరెస్టు

వరంగల్ క్రైం/ఖిలా వరంగల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): అవినీతి అధికారి అక్రమాస్తుల డొంక కదిలింది.. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్న బండారం బయటపడింది. వరంగల్ జిల్లా పరిధిలోని ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ బండి నాగేశ్వర్‌రావును అక్రమాస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేయడం కలకలం రేపింది. ఆయన ఇంటిపై శుక్రవారం జరిగిన ఏసీబీ దాడులు.. ఉమ్మడి జిల్లావాప్తంగా రెవెన్యూశాఖలో కలకలం రేపాయి.

నాగేశ్వర్‌రావు గతంలో హసన్‌పర్తి, కాజీపేటలో పనిచేశారు. ప్రస్తుతం ఖిలా వరంగల్‌లో పనిచేస్తున్నారు. కొన్నాళ్లుగా ఈయనపై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ సంబంధిత పనులు చేయడంలో పెద్ద మొత్తంలో డబ్బులు కూడబెట్టుకున్నట్టు ఫిర్యాదులున్నాయి. అలాగే తన సొంత జిల్లా అయిన ఖమ్మంలో బినామీ పేర్లపై రియల్ ఎస్టేట్ వెంచర్‌లు, పౌల్ట్రీ ఫామ్‌లు నిర్వహిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రైడ్స్ ప్రారంభించారు. హనుమకొండ చైతన్యపురిలోని ఆయన నివాసం, ఖమ్మంలోని బంధువుల ఇళ్లు, ఖిలా వరంగల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఏకకాలంలో అధికారులు బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో నాగేశ్వరరావు ఆస్తుల చిట్టా వెలుగులోకి వచ్చినట్లు డీఎస్పీ తెలిపారు.

హనుమకొండ చైతన్యపురిలోని నాగేశ్వర్‌రావు సొంత ఇంటిలో సోదాలు చేయగా అనేక ఆస్తులు బయటపడ్డాయి. రూ. కోటి 15 లక్షల విలువ చేసే ఇల్లు, రూ.కోటి 43 లక్షల విలువ చేసే 17ఎకరాల 10 గుంటల వ్యవసాయ భూమి, రూ.23 లక్షల 88 వేల విలువైన 70 తులాల బంగారు ఆభరణాలు, రూ.92 వేల విలువైన వెండి ఆభరణాలు, రూ.37లక్షల 78వేల విలువైన రెండు ఫోర్ వీలర్లు, ఒక ద్విచక్ర వాహనం, రూ.3లక్షల 28 వేల విలువైన 23 గడియారాలు, రూ.16లక్షల 44 విలువైన గృహోపకరణాలు గుర్తించినట్లు డీఎస్పీ వెల్లడించారు. వీటి మొత్తం విలువ రూ.5కోట్ల పైనే ఉంటుందని తెలిపారు. అయితే మార్కెట్ విలువ ఇంత కన్నా అధికంగా ఉంటుందన్నారు. నిందితుడు నాగేశ్వర్‌రావుపై అక్రమ ఆస్తుల కేసులు నమోదుచేసి వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

కార్యాలయంలో సోదాలు

ఏసీబీ అధికారులు శుక్రవారం ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో సైతం తనిఖీలు నిర్వహించారు. అయితే తహసీల్ధార్ అవినీతికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదని అధికారులు తెలిపారు. కాగా, తనిఖీలతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. జనం ఇబ్బందులు పడ్డారు. కార్యాలయానికి వివిధ పనులపై వచ్చిన ప్రజలు తహసిల్దార్‌పై చర్చించుకోవడం కనిపించింది.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్, నాయకులు


మాజీ సర్పంచ్ గట్టి బాబుకు పార్టీ కండువా కప్పుతున్న మంత్రి సీతక్క

కొత్తగూడ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : బీఆర్ఎస్ పార్టీకి చెందిన గుండంపల్లి మాజీ సర్పంచ్ గట్టి బాబు (నర్సయ్య), వార్డ్ మెంబర్ దానం నారాయణ, నాయకులు రమేష్, జాటోత్ తేజ, భూక్య నాగులు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ములుగులో మంత్రి సీతక్క కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలు, కొత్తగూడ మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్‌సింగ్, డీసీసీ సభ్యుడు వీరనేని వెంకటేశ్వరరావు, నాయకులు వల్లెపు రంజిత్, వద్ది సోమయ్య, లక్కాకుల రాజు, గట్టి రమేష్, తోట మాధవులు, బానోత్ బాలు పాల్గొన్నారు.

